అందుబాటులోకి ఎస్ మార్ట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కాగితాలపెంటలో దర్గా ఎదురుగా మెడ సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ మార్ట్ అందు బాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు అన్ని రకాల ఇంటికి సంబంధించిన నిత్యవసర సరుకులు హెూల్‌సేల్ రేట్లకే రిటైల్ ధరల లో లభించును అన్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా వారం రోజులు ప్రత్యేక ఆఫర్లతో పాటు ఉచిత డెలివరీ ఉందని తెలిపారు. రూ.1000 కొన్న వారికి ఒక రూపాయికే కేజీ చక్కర ఇవ్వబడును తెలిపారు. అలాగే ఎస్ మార్ట్‌లో అన్ని రకముల ఫ్యాన్సీ వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో డియల్ వెంకటేశ్వర్లు, ఎం.వేణుగోపాల్, దేవతి శంకరయ్య, మేడ దామోదరం, మురళీకృష్ణ, సుదర్శన్, కృష్ణ, సురేంద్ర, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనశాల

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక క్లోకా పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనశాల విద్యార్థులను ఆకట్టుకుంది. జాతీయ సైన్సు దినోత్సవం పురస్కరించుకుని కరస్పాండెంటు బండి నవనీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడ వైజ్ఞానిక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ సాంకేతికరంగంలో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ తో మెలగాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని ఆయన కోరారు. విద్యార్థులు ఆశించిన ఫలితాలు సాధిస్తే అటు పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చినవారవుతారని వారు వెల్లడించారు. విద్యార్థుల అద్భుత ప్రయోగాలను ఆయన అభినందించారు.ఆ దిశగా విద్యార్థులు ఎదగాలని తులసిరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో రామకృష్ణ, మురళికుమార్, పోతిరెడ్డి శ్రావణ్‌కుమార్, ఉత్తన్న, శివ, వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామగోపాల్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి: టీడీపీ

విశాలాంధ్ర-పులివెందుల: పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ నాయకులు అభ్యర్థించారు. చక్రాయపేట మండలం టీడీపీ కన్వీనరు తాళ్లపల్లె మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ సత్యనారాయ ణరాజు, పులివెందుల నియోజక వర్గ ఇన్‌చార్జి బీటెక్ రవిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ అరాచక పాలన నుంచి గద్దెదింపాలన్న ఉద్దేశంతో రామగోపాల్‌రెడ్డిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ సీఎం చంద్రబాబు పోటీకి నిలిపారన్నారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరూ శాసన మండలి ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారు రామ గోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తిచేశారు.

రూ.50వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణంలో యేర్వ సుబ్బరాయుడు అలియాస్ బుల్లి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కొంత మంది పూర్వపు విద్యార్థులు సమావేశమయ్యారు. అప్పట్లో సహచర విద్యార్థి సుబ్బరాయుడు చనిపోయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకున్నారు. సుబ్బరాయుడు కుటుంబానికి చేయూత నందించేలా పూర్వపు విద్యార్థులందరూ కలిసి రూ.50వేలు ఆర్థికసాయం అందించాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు సేకరించిన మొత్తాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా సుబ్బరాయుడు భార్యకు అందజేశారు. కార్యక్రమంలో ఎర్రబెల్లి జగన్మోహన్‌రెడ్డి, గంగల వీరాంజనేయులు, నక్కా చంద్రశేఖర్, ఎయిర్టెల్ జనార్ధన్,'ఆకుల రమణ, రమేష్, పల్లగూర రఘు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాచమల్లుకు ఘనసన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని 213 రోజులు దిగ్విజయంగా ముగించి రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో నిలిచిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు మరియు కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని 41వార్డులలో, మరియు రాజుపాళెం మండలంలోని 30గ్రామాలలో పర్యటించారని అన్నారు. నేరుగా లబ్దిదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారని పేర్కొన్నారు. తామందరం సమిష్టిగా పనిచేసి మరోసారి ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ఏప్రిల్ 2వ తేది నుండి జగనన్నా పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని తెలిపారు.

మహాభారత శ్రవణంతో ధర్మోభద్ద జీవనం

విశాలాంధ్ర-గాలివీడు: మహాభారత నాటక సారాంశాన్ని విన్నవారికి ధర్మోభద్ద జీవనాన్ని గడిపే అవకాశం వుంటుందని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గాలివీడు పట్టణంలోని స్థానిక చిన్నపరెడ్డి మిషన్ ప్రాంతంలో మహాభారత యజ్ఞ నాటక ప్రదర్శనను ప్రారంభించారు.అనంతరం వారిని దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు.18 రోజుల పాటు నిర్విరామంగా నాటక ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నాటకాలు,కళలపట్ల వున్న మక్కువతో ప్రజల్లో దైవచింతన, ధర్మం, విలువలతో కూడిన జీవనవిధానం అలవర్చుకునేందుకు మహాభారతం లాంటి యజ్ఞ ప్రదర్శనలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు సుబ్బారెడ్డి,గోరాన్ చెరువు నాయకులు బ్రహ్మానంద రెడ్డి,వెంకటాద్రి,ఎంపిటిసి శ్రీనువాసులు,నాగార్జున నాయుడు,గంగాధర్ నాయుడు,ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి ధర్మచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లు శిక్షణ కార్యక్రమంలో అవగాహన పొంది పకడ్బందీగా, పారదర్శకంగా ఎమ్మెల్సీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలని కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి ధర్మచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవనంలో ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లకు కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి. ధర్మచంద్రారెడ్డి, బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి వెంకటరమణ, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కడప రెవెన్యూ డివిజన్ అధికారి పి. ధర్మచంద్రారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఎపిఓ, సెక్టోరల్, రూట్ ఆఫీసర్లు అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని అలసత్వం వహించిన అధికారులపైన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్టుకు లోబడి పని చేయాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా అందులో భాగస్వామ్యం అయ్యే సిబ్బందికి ముఖ్యంగా ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రొసైడింగ్ ఆఫీసర్స్ మరియు సెక్టోరియల్ ,రూట్ ఆఫీసర్స్ కి మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈనెల 13వ తారీఖున ఎమ్మెల్సీ టీచర్స్ మరియు పట్టభద్రుల ఎలక్షన్ పోలింగ్ ప్రక్రియను దృష్టిలో పెట్టుకొని వైఎస్ఆర్ జిల్లా వ్యాప్తంగా 93 టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్స్ అదే విధంగా 38 పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్స్ మొత్తంగా 131 కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించబోతున్నా మన్నారు. అందుకు ఆయా సిబ్బంది చేయవలసిన విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో మరియు వీడియో రూపంలో క్లుప్తంగా సమగ్రంగా వివరించి ఆయా సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా రెండవ శిక్షణ కార్యక్రమం ఈనెల 10వ తేదీన కూడా ప్రతి ఒక్కరు హాజరు కావలసిందిగా ఆ శిక్షణ కార్యక్రమం ద్వారా మరొకసారి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మరియు పారదర్శకంగా ఎమ్మెల్సీ టీచర్స్ మరియు పట్టబధ్రులు ఎన్నికల ప్రక్రియను నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకొని ఆయా సిబ్బంది అందరికీ శిక్షణలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు సెక్టోరియల్ మరియు రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏపీపీఎస్సీ గ్రూప్ 2, 3 ఉద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ ప్రొఫైసియన్స్ టెస్ట్ (సీపీటీ) పేరుతో నిరుద్యోగులను ఇబ్బందులకు గురించేయడం సరైంది కాదని వెంటనే రద్దు చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.లెనిన్ డిమాండ్ చేశారు. బుధవారం రారా గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రూప్ 2 లో అదనంగా సీపీటీ అర్హత సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 26ని తెచ్చింది. యువతను నిరుత్సాహ పరిచేవిధంగా ఉందన్నారు. ఇప్పటికే గ్రూప్ 2 లో ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు ఉంటాయాని ఏపీపియస్సి ప్రకటించిందని, ఇలాగ తెలంగాణాలో కూడా లేదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యో గులు పాత పద్ధతిని ఏపీపియస్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం పోస్టుల భర్తీ లో కాలయాపన చేయాడానికి అదనపు ఆదాయం కోసం ఈ విధానలను ఎంచుకుందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగ నోటిఫికేషన్‌లు లేక యువత నిరుత్సాహంలో వున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం యువత వ్యతిరేఖ విధానలను వెనక్కు తీసుకొని, గ్రూప్ 2 నోటిఫికేష న్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ అధ్యక్షులు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి దేవా రాహుల్, నగర కార్యదర్శి చైతన్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ నాగేంద్ర, నాయకులు నాగార్జున, జాన్సన్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని కోర్టు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, సరస్వతి స్కూలు, పూసల వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయలసీమ స్కూల్‌లోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల దగ్గరకు వెళ్లి కరపత్రాన్ని అందించి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యతఓటు వేసి గెలిపించవలసినదిగా బుధవారం ఉదయం బద్వేలు నియోజకవర్గ తెదేపా యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో బద్వేలు మున్సిపాలిటీ తెదేపా అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి మరియు కార్యకర్తలు,నాయకులతో కలసి ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. కార్యక్రమానికి కడప పార్లమెంటు తెదేపా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా పత్రిక విలేకరులతో కలిసి లింగారెడ్డి మాట్లాడుతూ రామగోపాల్ రెడ్డిని గెలిపిస్తే ఒక ఉత్తమ వ్యక్తికి ఓటు వేశామని గర్వంగా ప్రతి ఒక్క ఓటరు చెప్పుకునే విధంగా మండలిలో ఆయన పనితీరు ఉంటుందని, మొదటి ప్రాధాన్యత ఓటు రామగోపాల్ రెడ్డి వేయాలని ఆయన తెలియచేశారు. అంతే కాకుండా ప్రజాస్వామ్యన్ని ఖూని చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే క్రమంలో ఈ గెలుపుతో మొదటి అడుగు పడాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, టీవీఎస్ రవికుమార్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఝాన్సీ, బిగ్‌బాస్, జహంగీర్‌బాష, బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మిత్తికాయల రమణ, అబ్రహాం, అనిల్, పార్టీ పరిశీలకుడు డాక్టర్ శ్యామ్ చంద్ర శేషు పాల్గొన్నారు.

రామ్‌గోపాల్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-రామాపురం: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ తెదేపా అభ్యర్థి భూమినిటి రామ్ గోపాల్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని రామాపురం మండలం క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం రామాపురంలో పట్టబద్దులను రాయచోటి నియోజకవర్గం బాధ్యుడు రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటర్లను అభ్యర్థించారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని

కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 1వ తేదీ నుండి మార్చ్ 21వ తేదీ వరకు పట్టణ కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతొందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.నాగరాజు పేర్కొన్నారు. బుధవారం నాగరాజుపేట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని నాగరాజుపేట 2 సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. నాగరాజు, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ యస్ కె ఖాదర్ వల్లి నాగరాజుపేట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని నాగరాజుపేట 2 సచివాలయాన్ని సందర్శించి అక్కడ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. వ్యాధి లక్షణాలు ప్రజలలో ఎవరికైనా ఉంటే సమీపములో ఉన్న ఆశాను కానీ, ఏఎన్‌యంను కానీ సంప్రందించి లేదా సమీప పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి డాక్టర్ వద్ద పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ యస్ కె ఖాదర్ వల్లి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బషీర్ అహ్మద్, పారా మెడికల్ అధికారి ఏ. నాగన్న, ఫిజియో థెరపిస్ట్ డాక్టర్ విక్టర్ మనోహర్, సూపర్ వైజర్ రామంజనమ్మ, ఆశాలు, ఏయన్‌యంలు, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రం లోని పాత బజారు లో మేడా వెంకట సుబ్బయ్య దుకాణం వద్ద నుండి కొనసా గుతున్న డ్రైనేజీ పను లను బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరిశీలించారు.డ్రైనేజీ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ తోట శివసాయి,కంచర్ల రమణారెడ్డి,చింతల రవీంద్రారెడ్డి, హరినాథ్, మురళీధర్ పాల్గొన్నారు.

టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం వివాదాస్పదంగా మారింది. బుధవారం కడప నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై కస్టర్ బాధ్యుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా కడప బాధ్యుడు , రాష్ట్ర కార్యనిర్వాహ క కార్యదర్శి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలిసింది. కడప నగరంలోని 22వ డివిజన్ బాధ్యుడిని తనకు తెలియకుండా ఎందుకు నియమించావంటూ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కడప బాధుడిని ప్రశ్నించినట్లు తెలిసింది. ప్రస్తుత బాధ్యుడు బాగా పనిచేస్తున్నారని, ఎప్పుడూ లేనివిధంగా ఇప్పుడు ప్రశ్నించడం ఏంటన్నారు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కార్పొరేషన్ ఎన్నికల్లో నువ్వు టికెట్లు అమ్ముకుని ఇప్పుడు ప్రశ్నిస్తున్నావా అంటూ ఒకరినొకరు నిందించుకోవడం జరిగింది. ఎంతెంతకు అమ్ముకుందో అందరికీ తెలుసునని పార్టీ అధిష్టానా నికి కూడా తెలుసని చెప్పడంతో వివాదం ముదిరింది. దీంతో కల్పించుకున్న, ఎన్నికల పరిశీలకులు ప్లీనరీ ఇన్చార్జ్ మాటే వినాలని తేల్చిచెప్పడంతో వివాదం సద్దు మణిగిందని తెలుస్తోంది

కడపలో అత్యాధునిక టెక్నాలజీతో గజ్జల మెటర్నటీ హాస్పిటల్

విశాలాంధ్ర-కడప : కడప పట్టణంలో ఎన్జీఓ కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి గుడి, మోర్ సూపర్‌మార్కెట్ పక్కన డాక్టర్ ఎ.శకుంతల, జి.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గజ్జల మెటర్నటీ హాస్పిటల్ వారు నూతనంగా అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించడం కడప నుండి ఇతర జిల్లాలకు వెళ్లకుండా కార్పొరేట్ స్థాయిలో హాస్పిటల్ నిర్మించడం శుభపరిణామమని డిప్యూటీ సీఎం అంజద్‌బాష, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు లు పేర్కొన్నారు.బుధవారం హాస్పిటల్ ప్రారంభోత్సవంలో వారు మాట్లాడుతూ అత్యాధునిక వసతులతో కడపలో కార్పొరేట్ స్థాయిలో వైద్యశాలను నిర్మించడంతో పాటు గర్భిణీ స్త్రీ వైద్యనిపుణులు డా.ఎ.శకుంతల మాట్లాడుతూ తాము ఇదివరకే శంకరాపురంలో వైద్యశాలలు అందించామని ఎన్జీవో కాలనీలో అత్యాధునిక పరికరాలతో హాస్పిటల్‌ను నిర్మించామన్నారు. హాస్పిటల్‌కు వచ్చే ప్రజలకు 24 గంటలు అన్ని రకాల కేసులు తీసుకోబడునన్నారు. ఈ సదావకాశాన్ని కడప, అన్నమయ్య జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్యశా లలో అడ్వాన్స్ ప్రెగ్నెన్సీ టెస్ట్‌ట్యూబ్ బేబీ వైద్యాన్ని కోర్సుల వారీగా నిర్వహిస్తామని సంతానం లేని వారికి ప్రత్యేక వైద్య సదుపాయం కలదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అందూరి రామకృష్ణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, అట్లూరు మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, జిల్లా పశుసంవర్ధకశాఖ అధ్యక్షుడు మాధవరెడ్డి, అటవీశాఖ కార్పొరేటర్ డైరెక్టర్ మల్లికార్జునరెడ్డి, రొండ మనోహర్‌రెడ్డి (సాఫ్ట్‌వేర్), రిటైర్డు డీఈ రామకృష్ణారెడ్డి, మునిరెడ్డి, మద్దిక పుల్లారెడ్డి, సాయి మహేష్, సుధాకర్‌రెడ్డి, ప్రముఖ డాక్టర్లు, వైసీపీ నాయకులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల మణిరత్నాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఫిబ్రవరి 25, 26 న కర్నూలు జిల్లా డిఎస్ఎ స్టేడియంలో జాతీయ స్థాయి లో హెూరాహెూరీగా జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలలో బెల్ట్ గ్రేడ్ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (రైల్వేకోడూరు) క్యాంపస్ నందు 2 వ తరగతి చదువుతున్న ఎంవి సాయికీర్తన (గ్రీన్ బెల్ట్), ఎంవి సాయిచైతన్య (ఎల్లో బెల్ట్) గోల్డ్ మెడల్ సాధించారని మండల విద్యాశాఖ అధికారి పోతురాజు రామయ్య బుధవారం పాత్రికేయులకు తెలిపారు. విజయానికి సహకరించిన కోచ్ మాస్టర్ ఎస్ కె.మౌలాను, పిల్లల తల్లిదండ్రులు ఎం.వెంకట సుబ్బయ్య, ఎం.తేజావతి లను మండల విద్యాశాఖ అధికారి అభినందించారు.

చెరువులో మునిగి డిప్లమా విద్యార్థి మృతి

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ఎం.జే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ.ఈ.ఈ డిప్లమా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి టి.రఘునాథ్(16) పట్టణ సమీపంలోని గుర్రంవారి చెరువులో నీట మునిగి చనిపోయిన సంఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే పీలేరు లోని యంజెఆర్ కళాశాలలోని అనంతపురం జిల్లా ముద్దిగుబ్బ లోని కృష్ణ పురానికి చెందిన విద్యార్థి రఘునాథ్ పీలేరు లోని ప్రవేట్ వసతి గృహం లో ఉంటు డిప్లమా విద్యను అభ్యాసితున్నాడు.ఈతరుణంలో ఆరోగ్యం బాగోలేదని కొంతమంది విద్యార్థులు కళాశాలకు సెలవు పెట్టడం జరిగింది. వారు అందరూ ఒక ప్రైవేటు వసతి గృహంలో ఉన్నట్లు సమాచారం. బుధవారం వారు ఒక ఆసుపత్రిలో చికిత్స పొంది తర్వాత నడుచుకుంటూ పట్టణ సమీపంలోని గుర్రం వారి చెరువుకు వెళ్లారు. వెళ్లిన విద్యార్థులలో ఐదు మందికి ఈతరాదు, ఇద్దరికి మాత్రం ఈత వస్తుంది. ఈత వచ్చిన టి. రఘునాథ్ అనే విద్యార్థి చెరువులో డై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. పై సంఘటనపై పోలీసులకు సమాచారం అందడంతో పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.మోహన్ రెడ్డి అగ్నిమాపక దళ సిబ్బందికి సమాచారమిచ్చి తన సిబ్బంది, అగ్నిమాపకదాల సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని చెరువు నుండి మృతదేహం వెలికి తీశారు. కానీ మృతదేహంపై ఎటువంటి గాయం లేకపోవడం విశేషం. పోలీసులు వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎలా చనిపోయాడు అనేది పోస్ట్ మార్టంలో తెలియాల్సి ఉంది. మృతుడు శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ కృష్ణానగర్ కు చెందినవాడుగా అతని స్నేహితులు చెబుతున్నారు. పై మృతదేహం వెలికి తీసే కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ మోహన్ రెడ్డి, ఏ ఎస్ ఐ హేమ సుందర్, సిబ్బంది, అగ్నిమాపకదళ సిబ్బంది లీడింగ్ ఫైర్ మ్యాన్ హేమాద్రి రెడ్డి, ఫైర్ మాన్ లు ఏ.రెడ్డి శేఖర్, ఎస్.వెంకటరమణ, డ్రైవర్ కే.శ్రీనివాసులు, హెూమ్ గార్డ్ ఎస్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో శంకర్ దాదా ఎంబిబిఎస్‌లు

- ప్రభుత్వ అనుమతులు లేకుండా ల్యాబ్ టెక్నీషియన్‌ల పేరుతో డాక్టర్ల అవతారం
- మందుల చీటి, బిల్లులు లేకుండానే వైద్యం అందిస్తున్న ఆసుపత్రులు
- రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్లు
- ప్రజల ఫిర్యాదుతో తనిఖీ నిర్వహించిన డిప్యూటీ డిఎంహెచ్‌వో
- తనిఖీ సమాచారంతో మాయమైన నకిలీ డాక్టర్

విశాలాంధ్ర-నందలూరు :: శంకర్ దాదా ఎంబిబిఎస్ ను సినిమాలోనే చూసి ఉంటాం కానీ ఎటువంటి విద్య అర్హత లేకున్నా ప్రజలకు వైద్యాన్ని అందిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న మంది నకిలీ వైద్యుల బండారం బట్టబయలైంది. వివరాల్లోకి వెళితే ఆర్ఎంపి డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్సను మాత్రమే అందజేయాల్సి వుండగా మండలంలో ల్యాబ్ టెక్నీషియన్లు కూడా డాక్టర్ల అవతారమెత్తి వైద్యాన్ని అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇకపోతే ఎంబిబిఎస్‌లు చదివి ప్రభుత్వంచే అనుమతులు పొంది ప్రాక్టీస్ చేస్తున్న డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రులు నడుపుతూ వేల రూపాయలను రోగుల నుండి గుంజుకుంటున్నారు. అవసరం లేకున్నా యాంటీబయోటిక్‌లు, సెలైన్లు, అధిక మందులతో నిరోధక శక్తి లేకుండా చేయడమే కాకుండా మందులతోనే జీవితమన్నట్లు రోగులకు వైద్యం అందిస్తున్నారు. ప్రాణాలను అరచేతులలో పెట్టుకొని వైద్యులనే దైవంగా భావిస్తున్న రోగులకు రోగం నయమవ్వక పోవడమే కాకుండా రాబడే లక్ష్యంగా వుంటున్న ప్రైవేటు ఆసుపత్రుల తీరు పట్ల ప్రజలు అప్పులపాలవుతున్నారు. చిన్న జ్వరమొచ్చినా అధిక డోసులు వుండే యాంటిబయోటిక్‌లను యివ్వడమే కాకుండా సెలైన్‌లను ఎక్కిస్తూ అందులో రకరకాల మందులను కలుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆసుపత్రులతో పాటు మందుల షాపు, ల్యాబ్‌లు నిర్వహిస్తూ వుండడమే కాకుండా రోగులకు యిస్తున్న మందులు ఏవి అనేవి రోగులకు తెలియకుండా ఆసుపత్రులను నిర్వహిస్తున్నారు. రోగులకు యిచ్చే మందుల ప్రిస్క్రిప్షన్ గాని, వేటివేటికి ఎంత చెల్లిస్తున్నారనే బిల్లులు గాని ఏవీ లేకుండానే, చిన్న జ్వరానికే వేల రూపాయలు దండుకుంటూ ప్రజలను ఆసుపత్రుల నిర్వాహకులు మోసం చేస్తున్నారు. మండల ప్రజల ఫిర్యాదులతో జిల్లా డిప్యూటి డిఎంహెచ్‌వో చెన్నక్రిష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యాధికారులు పలు ప్రైవేటు ఆసుపత్రులలో బుధవారం తనిఖీలను నిర్వహించగా, ఈ తనిఖీలలో విస్తుపోయిన నిజాలు బయటపడడంతో ఆశ్చర్యకరమవడం ఆయన వశమైంది. ల్యాబ్ టెక్నీషియన్ పేరుతో అనుమతులు పొంది మందులను విక్రయిస్తూ ప్రజలకు వైద్యం అందజేస్తున్నారని, ఒక చిన్నపాటి జ్వరమొచ్చినా అధిక డోసులతో యాంటిబయాటిక్‌లను, మందులను రోగులకు యిస్తూ రోగుల జేబులను ఖాళీ చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. బ్యాన్ అయిన మందులను రోగులకు యిస్తూ వుండడంతో రోగుల ప్రాణాలతో చెలగాటం ఎలా ఆడతారని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా మందులను విక్రయించడమే కాకుండా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో నిర్వహించే పెద్ద పెద్ద డాక్టర్లము తామే అంటూ రోగులకు చికిత్సను అందజేస్తూ, అవసరం లేకున్నా సెలైన్లు ఎక్కించడంతో వెంటనే పలు ఆసుపత్రులకు నోటీసులను అందజేయాలని మండల వైద్యాధికారులను ఆదేశించడం జరిగింది. తనిఖీల సమాచారం తెలియగానే కొన్ని సంవత్సరాల నుండి నడుపుతూ ఎటువంటి అనుమతులు లేని డాక్టర్ కనిపించక పోవడంతో రోగులు, ప్రజలు ఆశ్చర్యకితులయ్యారు. మరొక ఆసుపత్రి నందు అధిక డోసులున్న మందులు, యాంటిబయోటిక్‌లు బ్యాన్ అయిన మందులను రోగులకు యివ్వడం గమనించి సంబంధిత వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తపరుస్తూ ఆసుపత్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ అనుమతులతో కొందరు డాక్టర్లమంటూ చెలామని అవుతున్నారని, ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మందులను విక్రయిస్తున్నారని, కొంతమంది ఎంబిబిఎస్ డాక్టర్లు అవసరం లేకున్నా అధిక డోసు గల యాంటిబయోటిక్‌లను వాడుతూ అనవసర మందులను రోగులకు యిస్తున్నారని, వీరిపై వెంటనే నోటీసులు యిచ్చి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మరి కొద్ది రోజులలో మిగతా ఆసుపత్రులను తనిఖీ చేస్తామన్నారు. అదేవిధంగా రోగులు ఆసుపత్రులకు వెళ్లినపుడు డాక్టరు యిచ్చే మందుల ప్రిస్క్రిప్షన్లను తీసుకోవాలని, మందులకు, వైద్యానికి చెల్లిస్తున్న డబ్బుకు తప్పకుండా రసీదులు తీసుకోవాలని అన్నారు. ప్రిస్క్రిప్షన్లు, బిల్లులు ఇవ్వకుండా వైద్యం చేస్తున్న ఆసుపత్రులపై మండల వైద్యాధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నందు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం మందులను, వైద్యులను ఏర్పాటు చేసి వైద్యం అందజేస్తున్నారన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు పోకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవడానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా





వైఎస్ భాస్కర్‌రెడ్డికి సీబీఐ నోటీసులు

విశాలాంధ్ర-పులివెందుల: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తండ్రి పులివెందుల నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డికి బుధవారం సీబీఐ అధికారులు నోటీసులు అందజేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ భాస్కర్‌రెడ్డిని విచారించేందుకు ఇది వరకు సీబీఐ నోటీసులు అందజేసింది. అయితే తనకు వ్యక్తిగత పనులు ఉన్నందున విచారణకు రాలేనని తర్వాత వస్తానంటూ భాస్కర్‌రెడ్డి సీబీఐ అధికారులకు వివరించినట్లు సమాచారం. కాగా వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఇది వరకే రెండు పర్యాయాలు హైదరాబాద్ సీబీఐ కార్యాలయంలో విచారించిన విషయం విదితమే. ఈ క్రమంలో విచారణకు హాజరు కావాలంటూ వైఎస్ భాస్కర్‌రెడ్డికి ఇంటి వద్ద బుధవారం అధికారులు నోటీసులు అందజేశారు. ఈ నెల 12వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో వెల్లడించారు.

క్షయరోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మానవత సేవా సంస్థ కార్యాలయంలో బుధవారం క్షయరోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. మావనత సభ్యులు నంబూరు సుబ్బరాయుడు ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. క్షయరోగులకు శక్తిని ప్రసాదించే పౌష్టికాహార (శనగపప్పు, బెల్లం, పెసలు, గోదుమపిండి, గోదుమరవ్వ, రాగిపిండి) కిట్లను అందదజేశారు. కార్యక్రమంలో మానవతా సంస్త సభ్యులు, ప్రభుత్వ క్షయనివారణ సిబ్బంది నాగ్లానాయక్, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ మస్టర్ పాయింట్ తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని శానిటేషన్ మస్టర్ పాయింట్‌ను బుధవారం మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఇంటింటి తడిచెత్త పొడిచెత్త చెత్తసేకరణ తదితర అంశాల గురించి సచివాలయ శానటరీ సెక్రటరీలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ విషయంలో ఎక్కడా పిర్యాదు రాకుండా చూడాలని వారికి సూచించారు అనంతరం సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎక్కడ గుంపులు లేకుండా ఎవరి ఇంటి వద్ద వారికే పింఛన్ సొమ్మును అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ నెల కూడా పింఛన్ల పంపిణీ విసయంలో జిల్లాలో పులివెందుల పురపాలక సంఘాన్ని ప్రథమస్థానంలో నిలపాలని ఆయన కోరారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలోని పలు వార్డు సచివాలయాలను బుధవారం మున్సిపల్ కమిషనరు తనిఖీ చేశారు. సిబ్బంది హాజరుపట్టి, మూవ్‌మెంటు రిజిస్టర్‌ను పరిశీలించారు. సచివాలయాలల్లో జరుగుతున్న ఆధార్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి వసూళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. వందదశాత పన్నులు వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టరు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : కలసపాడు మండలం ముదిరెడ్డిపల్లె గ్రామనికి చెందిన సుభద్రకు పోరుమామిల్లలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆపరేషన్ నిమిత్తమై హాస్పిటల్లో చేరగా హాస్పిటల్ వైద్య సిబ్బంది ఓ పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలుపగా పేషెంట్ తాలూకా బంధు మిత్రులు రక్తం కోసం ప్రయత్నం చేయగా చివరి క్షణాల్లో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా ట్రస్ట్ వ్యవస్థాపకులు నాయబ్ రసూల్ స్పందించగా పోరుమామిళ్లకు చెందిన వనిపెంట వెంకటరమణచే ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా రక్తదానం చేపించారు. ఈ సందర్బంగా సంస్థ పౌండర్ రసూల్ ప్రసాద్‌లు అడిగిన వెంటనే రక్తదానం చేసినదుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ రసూల్ ట్రస్ట్ సభ్యుడు అఖిల్ పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రత అవసరం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ఈ నెలలో జరుగబోయే శాసన మండలి ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రత అవసరమని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం 4వ వార్డు పరిధిలోని అహోబిలాపురం, సియోనుపురం, గాంధీనగర్‌కాలనీ తదితర ప్రాంతాలలో రవీంద్రారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలపై రవీంద్రారెడ్డికి స్పష్టమైన అవగాహన ఉందన్నారు. కావున రవీంద్రారెడ్డిని అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి విజయానికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని స్కూల్స్ కాలేజీలు ఇంజనీ రింగ్ కాలేజీలు ఉపాధ్యాయులు అధ్యాపకులు అలాగే ఆఫీసులలో ఉద్యోగస్తులను సిద్ధవటం మాధవరం కడప బాలాజీ నగర్ చెముమియ్యపేట ఓటు వేయమని ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి మద్దతుగా మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు చెమ్మమియాపేట పొన్నూరు సుమిత్రరెడ్డి, భూమిరెడ్డి ఉమాదేవి, మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జి) లు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిపిస్తే మన సమస్యల పట్ల అవగాహన పరిష్కరించే కొరకు పోరాడే మంచి వ్యక్తి భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డిని సీమ సమస్యల పట్ల మండలంలో పోరాడే వ్యక్తి మన రామ్ గోపాల్ రెడ్డి అని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా వైసీపీ పాలనలో ఉద్యోగులు నిరుద్యోగులు అసంతృప్తితో ఉన్నారన్నారు. ఇటువంటి సమయంలో పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని ప్రతి ఓటర్కు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్ధుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గీత, సుధీర్, రాజా, మహేష్, శివరాం రెడ్డి, జన, ప్రసాద్ రెడ్డి, మునీర్, పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకాగ్రత ఎంతో అవసరం

విశాలాంధ్ర - వల్లూరు : విద్యార్థులు ఏకగ్రతతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ బాలచంద్ర స్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు మదర్ తెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు పరీక్షలపై చర్చ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల ప్రణాళికతో పాటు ప్రతి విద్యార్థి సొంత ప్రణాళిక నిర్వహించు కోవాలన్నారు. విద్యార్థులు ఎప్పుడైతే ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఉంటుందో అప్పుడే మాత్రమే సాధించగలరని అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివినప్పుడే ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నసీ మునిషా, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర -కడప కలెక్టరేట్ : కడప డివిజన్ పరిధిలోని తపాలా ఉద్యోగు లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో విఫల మైనందున ఉద్యోగులం దరూ రెండు రోజులపాటు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్నట్టు డివిజనల్ కార్యదర్శులు జీవి సుబ్బారెడ్డి, బషీర్, అబ్దుల్ సలాం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ అనుబంధ సంఘాల పిలుపుమేరకు చాలా కాలం పాటు అపరిష్కృతంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్యలు పరిష్కారం కానందున నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలుపుతున్నా మన్నారు. మహిళా ఉద్యోగుల రెస్టురూమ్, పోస్ట్‌మెన్ జీడిఎస్, ఉద్యోగుల సెలవు, ఖాళీలలో ప్రత్యామ్నాయ ఏర్పాటు మరియు ఇతర బెనిఫిట్స్‌తో పాటు పలు డిమాండ్ల పైన నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని అన్ని బ్రాంచీల ఉద్యోగులు పాల్గొనట్లు వారు తెలిపారు.

హజ్‌హౌస్‌ను నిర్వీర్యం చేస్తున్నారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : హజ్ హౌస్‌ను కడప, గుంటూరు టీడీపీ ఇంచార్జులు అమీర్‌బాబు, నసీర్ అహ్మద్, నాయకులు కార్యకర్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిర్మించిన హజ్ భవన్ను వినియోగంలోకి తీసుకోవాల న్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మైనారిటీలకు జరుగుతున్న అన్యాయం వారికి కళ్లకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. సదరు శాఖకు మంత్రి గా ఉండి ఏమీ పీకుతున్నావని, ఇప్పటికైనా హజ్ భవనము మీద శ్రద్ధ తీసుకుని మసీదులో ప్రార్థనలు జరిగే విధంగా చర్యలు తీసుకోని, సదుపాయాలు కల్పించాలని యిక్కడ నుండే హజ్ యాత్రికులను మక్కా యాత్రకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధులు మన్సూర్ అక్బర్, అమూరి బాలదాసు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు జిలాని, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి నాసిర్ అలీ, సుబ్బారాయుడు, రెడ్డయ్య, ఐటీడీపి నరసింహా, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్, సీట్ బెల్టులు ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి

విశాలాంధ్ర-కడప క్రైం : హెల్మెట్ , సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలుతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు జిల్లా ఎస్.పి తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవాలని ఎస్.పి తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని, తద్వారా ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని జిల్లా ఎస్.పి విజ్ఞప్తి చేశారు.

అత్యంత ధనవంతుడు జగనే: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల కంటే జగనే అత్యంత ధనవంతుడని, అందుకు ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరచిన కోట్లాది రూపాయల ఆస్తులు రుజువుచేస్తున్నాయని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి మండిపడ్డారు. పైగా తాను పేదవాడినని చెప్పుకోవడ సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలు క్లాస్‌వార్ అంటూ పేదలు ఒకవైపు పెత్తందార్లు మరొకవైపు అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. తాను పేదలవైపు ఉన్నానని, ప్రతిపక్షాలు పెత్తందార్ల పక్షాన ఉన్నాయని జగన్ వ్యాఖ్యానించడం శోచనీయమన్నారు. 2019లో సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ప్రస్తుతం దేశంలో ముఖ్యమంత్రుల కంటే జగన్ అత్యంత ధనవంతుడని, ఇక అత్యంత పేదరాలు మమతా బెనర్జీ అన్నారు. అప్పటి అఫిడవిట్ ప్రకారం జగన్ ఆస్తి 370కోట్ల రూపాయలని, మమతా బెనర్జీ ఆస్తుల విలువ రూ.25లక్షల రూపాయలని పేర్కొన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన అక్రమ సంపాదనకు అడ్డేలేకుండా పోయిందన్నారు. వైట్ మనీ బ్లాక్ మనీ రెండూ కలిపితే జగన్ ఆస్తి విలువ అంబానీ, అదానీ ఆస్తుల కంటే ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. మాట తప్పడం, మడమ తిప్పడం జగన్‌కు దినచర్యగా మారింద´న్నారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే విశ్వనీ యత కోల్పోయారన్నారు. జగన్ దృష్టిలో మేనిఫెస్టో ఒక చిత్తుకాగితమ న్నిన్నారు. ఆయన ప్రవేశపెట్టిన నవరత్నాలకు దిక్కేలేదన్నారు. రైతు భరోసా రైతులను నిరాశకు గురిచేసిందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన పథకాలన్నీ బూటకమని ప్రజలకు అర్థమైందన్నారు. తాను పేదవాడినని అపద్దాలు చెప్పడం మానుకోవాలని సూచించారు.

గిరి ప్రదక్షిణతో శుభకరం

విశాలాంధ్ర-వల్లూరు : పవిత్ర పుణ్యక్షేత్రం ప్రాంతం చుట్టూ గిరి ప్రదక్షణ చేయడం శుభకరం కలుగు తుందని పుష్పగిరి మఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతి అన్నారు. బుధవారం మండలంలోని పుష్పగిరి గ్రామంలో ఉదయం నుంచి పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించి 11 కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన పుష్పగిరిలో వైద్యనాథేశ్వ రుడు ఉండడం బ్రహ్మ విష్ణు మహేశ్వర కొలువైన ఉన్న పుష్పగిరికి ప్రదక్షిణ చేస్తే ఆయురారోగ్యాలు ఐశ్వర్యం కలుగుతూ సకల దోషాలు నివృత్తి అవుతాయని గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా పుష్పగిరి ప్రాంతం కడప జిల్లా కు శుభకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గిరిప్రదక్షిణను విజయవంతం చేశారు.

ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు: కమలాపురం నియోజవర్గం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి పవిత్ర పుణ్యక్షేత్రం పుష్పగిరి నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి తో కలిసి కొంత దూరం ప్రదక్షిణ చేసి పీఠాధిపతి ఆశీస్సులు పొందారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణ తరగతులు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని యువకులకు అభయ ఫౌండేషన్ ఆర్థిక సహకారంత మదర్ థెరిసా సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి దుర్గ డ్రైవింగ్ శిక్షణ కేంద్రము నందు 16 మంది నిరుగ్యోగులకు కారు డ్రైవింగ్‌ను అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకు బాలచంద్ర, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మణికంఠ చేతుల మీదుగా ఉచిత డ్రైవింగ్ శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకు బాలచంద్ర డ్రైవింగ్ శిక్షణకు ఎంపికైన విద్యార్థులతో దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన పేదయువత అభ్యున్నతి కోసం అభయ ఫౌండేషన్ ఎన్నో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. మదర్‌థెరిసా సేవా చారిటబుల్ ట్రస్టుతో కలసి కమలాపురం నగరంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమం ప్రారంభించామని ఎంతో ఆనందకర విషయం అని తెలిపారు.శిక్షణకు ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువ కేంద్రం జిల్లా అధికారి మణికంఠ మాట్లాడుతు క్రమశిక్షణ,పట్టుదలతో మంచి నైపుణ్యం సంపాదిస్తే అవకాశాలు మెండుగా వుంటాయని కోనియాడారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ట్రస్ట్ జూటురు విజయ్ కుమార్, ఎస్‌కె ఛారిటబుల్ ట్రస్టు నిర్వహకుడు ఎస్.కె.లెనిన్ బాబు, జీఎస్‌పీవీ ట్రస్టు ఉమాదేవి పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: గృహ నిర్మాణాలను వేగవంతం చేయలని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. సింహాద్రిపురం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణంపై ఆయన సమీక్షించారు. ఈ సంద ర్బంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదన్నారు. గడువులోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయడమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగలింగాచారి, ఎంపీడీఓ పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రనాథ్ రెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర- కమలాపురం : నగరం లోని. 14, 3, 16, 2 వ వార్డుల పరిధిలోని పట్ట భద్రులతో ఆయన ఓటర్ల ను కలిసి ఈ సందర్భంగా నగర వైస్ చైర్మన్ మరుజోళా శ్రీనివాసులురెడ్డి నారద బ్రదర్స్ మహమ్మద్ సాదిక్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్‌సి పుల్లారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి బలపరిచిన రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రనాథ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు గ్రాడ్యుయేట్ (డిగ్రీ) ఓటర్లకు తెలిపారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీలు ప్రచారకార్యక్రమాన్ని నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గం శాసన సభ్యుడు పి.రవి రెడ్డి ఆదేశాల మేరకు ప్రచారంలో జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మస్తానయ్య, యువ నాయకుడు ఇస్మాయిల్, నగర కో-ఆపరేటివ్ సభ్యుడు పైజులు, ఇర్ఫాన్‌భాష, వలి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి ఆమ్‌ఆద్మీ మద్దతు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో పశ్చిమ రాయల సీమ కడప, కర్నూల్, అనం తపురం జిల్లా పట్టుభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి మహమ్మద్ అక్బర్ హుస్సేన్‌కి ఆమ్‌ఆద్మీ పార్టీ మద్దతు ప్రకటించిందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సాజిద్ హుస్సేన్ తెలిపారు. బుధవారం వైయస్సార్ ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతిచ్చిన స్వతంత్ర అభ్యర్థి మహమ్మద్ అక్బర్ హుస్సేన్‌ని 36వ వరుస సంఖ్యలో ఉన్న అక్బర్ హుస్సేన్‌కి మొదటి ఓటు ప్రాధాన్యత ఓటువేసి అత్యంత మెజార్టీతో గెలిపిం చాలని కడప జిల్లా విద్యావంతులను ఉద్యోగస్తులను రాష్ట్రంలో మార్పు కోరుకునే ప్రతి ఒక్క పట్టభద్రులను పేరుపేరునా కోరుతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోనల్ కోఆర్డినేటర్ డివి సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పిజ్జా దస్తగిరి, జిల్లా కోఆర్డినేటర్ దాదా పీర్, కడప జిల్లా సీనియర్ నాయకులు బీరెల్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా కన్వీనర్ తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఎమ్మెల్సీ ఎన్ని కల నేపథ్యంలో 33వ వార్డులో టీడీపీ మరియు వైసీపీ నాయకు లు ఘర్షణ పడిన ఘటన చోటు చేసుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 33వ వార్డు టీడీపీ నాయకులు కుతుబుద్దీన్ రూ.80 లక్షలు తీసుకున్నాడని వైసీపీ నాయకులు అగ్గారపు శ్రీనివాసులు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో ఈ ఘర్షణకు దారితీసింది. మంగళవారం రాత్రి సుమారు 10 గంటలకు స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్డులో టీడీపీ నాయకులు కుతు బుద్దీన్, వైసీపీ నాయకులు శ్రీనివాసులు వర్గీయులు ఇనుపరాడ్లు, కత్తులతో దాడులకు పాల్పడటంతో స్థానికులు పోలీసులకు సమా చారం ఇవ్వడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గా లను చెదరగొట్టి స్టేషన్ తరలించి ఇరువర్గాలపై కేసులు బనాయిం చారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు అప్రమ త్తపై దాడులకు పాల్పడుతున్న వారిపై కేసులు బనాయిస్తున్నారు.

కరుమూరి వెంకటరమణయ్య మృతికి సంతాపం



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణానికి చెందిన ప్రముఖ సంఘసంస్కరణ వాది, వివేకానంద సేవాసంస్థ అధ్యక్షులు, చైతన్య సాంఘీక సేవాసంఘం అధ్యక్షులు కరుమూరి వెంకటరమణయ్య మంగళవారం అర్ధరాత్రి పెరాలసిస్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఆయన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ప్రారంభమై బీసీ నాయకులుగా తెలుగుదేశం పార్టీలో కూడ పనిచేశారు. ఆయన నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేసేవారు. ఆయన మృతి పట్ల పుట్టిపర్తి సాహితీ పీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తీవ్రసంతాపం వ్యక్తం చేశారు. నెల రోజుల నుండి అనారోగ్యంతో తిరుపతిలో చికిత్స పొందుతూఉన్న ఆయనను బుధవారం ఉదయం 5గంటలకు ప్రొద్దుటూరులోని రామేశ్వరంలో ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. ఆయన పార్థివ దేహానికి ప్రముఖ సాహితీవేత్త జింకా సుబ్రమణ్యం, చార్టెడ్ అకౌంటెంట్ సాధు గోపాలకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు భాస్కర్‌రాజు, దేవి సత్యనారాయణ, జేవీవీ నాయకులు ఆరవేటి చంద్రశేఖర్ రావు, మాజీ వైమానిక దళ అధికారి వెంకటకొండయ్య, గ్రంథాలయ రికార్డుఅసిస్టెంట్ ఇబ్రహీంసాహెబ్, రవిబాబు, శ్రీనివాసుల రెడ్డిలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరుమూరు వెంకట రమణయ్య చైతన్య సంఘం ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రతి ఏటా చేసేవారని, పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరెలు, పాఠశాలలో చదివే విధ్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితంగా అందచేసేవారని అన్నారు. గ్రంథాలయానికి తప్పకవస్తూ రామేశ్వరం గ్రంథాలయంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో పాల్గొనే వారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు.

బ్రహ్మంగారి హుండీ ఆదాయం రూ.15లక్షలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కాలజ్ఞాన కర్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆల యం నందు బుధవారం హుండీలను లెక్కించగా భక్తులు సమర్పించిన కానుకల ద్వారా వచ్చిన ఆదాయం రూ.15 లక్షల 54వేల 70, బంగారం 7.5గ్రాములు, వెండి 38గ్రాములు వచ్చినట్లుగా మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ హుండీల లెక్కింపు దేవదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమీషనర్, మఠం ఆలయ ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి ఆధ్వర్యంలో హుండీలను లెక్కించారు. భక్తులు సమర్పించిన కానుకలు ఒక్క నెలకు గాను 4హుండీలను లెక్కించగా ఈ ఆదాయం వచ్చినట్లుగా ఆయన తెలిపారు. దివం గత మఠాధిపతుల కుమారులు వెంకటాద్రి స్వామి, దత్తాత్రేయ, దివంగత మఠాధిపతుల రెండో భార్య మారుతీ మహాలక్షుమ్మ, నంద్యాల దేవస్థానం ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ రెడ్డి, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, భక్తుల మధ్య లెక్కించినట్లు వారు తెలిపారు.

ముమ్మరంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - కమలాపురం : టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలం పరిధిలోని గంగవరం, సంబటూరు పంచాయతీలల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుస్తూ తెలుగుదేశం పార్టీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అత్యధిక ఓట్లతో గెలిపించాలని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ భాషా తెలుగుదేశం మండల నాయకులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపిస్తామని వారు ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి,తెలుగు యువత నాయకులు పుత్తా ఎల్లారెడ్డి, గంగవరం ప్రసాద్ రెడ్డి,అంగడి ప్రసాద్, ఐటీడీపి నరసింహ, యూనిట్ ఇంచార్జ్ అబ్దుల్ నబి, మండ్ల శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ,పవన్ కుమార్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, రవి కాంత్ రెడ్డి, చిన్నబ్బి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



కలెక్టర్ ను కలిసిన జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విజయ శేఖర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ను జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి విజయశేఖర్ బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విజయ శేఖర్ మాట్లాడుతూ..... అన్నమయ్య జిల్లాకు నూతనంగా జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో గా రావడం జరిగిందని జిల్లాలో అక్రమ ఇసుక రవాణా, లిక్కర్, గ్యాంబ్లింగ్ నివారణ పై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

తాత్కాలిక వీఆర్ఏపై వేటు

విశాలాంధ్ర-గాలివీడు: అనారోగ్యం కారణంగా తండ్రి వీఆర్ఏ ఉద్యోగాన్ని నిర్వహిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడిన తాత్కాలిక వీఆర్ఏ కోలా రమణను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తాసిల్దార్ దైవాదీనం తెలిపారు.బుధవారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ ఇంటి పట్టాలు,అసైన్డ్ భూములు ఇప్పిస్తామని అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపిస్తూ బాధితులు ఇచ్చిన పిర్యాదుతో,విచారణ అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోలా రమణపై క్రిమినల్ కేసు నమోదుకు నివేదికలను పంపడంతో పాటు విధుల నుంచి తొలగించడం జరిగిందని స్పష్టం చేశారు.

లోకేష్ సభకు విస్తృత ఏర్పాట్లు

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు పీలేరు నియోజక వర్గపరిధిలోనారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర 5,6,7 తేదీల్లో జరగనుంది. అందులో భాగంగా పీలేరు మండలం చిత్తూరు రోడ్డు మార్గం బహిరంగసభ, వేపుల బైలు గ్రామం దగ్గర రాత్రి బస చేసే దగ్గర జె సీ బీ లతో ఆఘమేఘాల పై భూమి చదును చేసే కార్యక్రమం చేపడు తున్నారు.వేపుల బైలు దగ్గర బిసి నియోజకవర్గ నాయకులు వసంతల రాజాతో పాటుచిత్తూరు రోడ్డు మార్గంలో ఎర్రగుంట్ల పల్లి అమర నాద రెడ్డి ఆధ్వర్యంలో చదును చేసే కార్యక్రమ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.

వాహనం ఢీకొని రైతు గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి: బొలెరో వాహనం బైక్ ను ఢీకొని ఓ రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన బుధవారం నిమ్మనపల్లె మండలం లో జరిగింది. ఘటన కు సంబంధించి నిమ్మనపల్లి పోలీసులు బాధితుని కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని రాచవీటివారి పల్లి పంచాయతీ, గారబురుజుకు చెందిన రైతు సురేంద్రరెడ్డి(65) సొంత పని మీద గారబురుజు క్రాస్ వద్దకు బుధవారం బైకులో బయల్దేరాడు. బైకు మార్గమధ్యంలోని రాచవీటివారిపల్లి క్రాస్ వద్దకు రాగానే బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితున్ని ఓ ప్రయివేట్ వాహనంలో ప్రమాదానికి కారణమైన బొలెరో డ్రైవర్ కారును పిలిపించి గాయపడిన బాధిత రైతును హుటాహుటిన మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ప్రథమ చికిత్సలు అందించడంతో రైతు కోలుకుం టున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీపీఐ నాయకుల ముందస్తు అరెస్టులను ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీ ఇళ్ళు నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న 1 80 వేల రూపాయలు ఏమాత్రం సరిపోదని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ,టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని కోరుతూ మార్చి 2వ తేదీన సీపీఐ తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి పోకూడదని పార్టీ ఆఫీస్ లో ఉన్న నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి, పోలీసు స్టేషన్లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పార్టీ నాయకుల ఇండ్లకు వెళ్లి,ఆఫీసుల్లో ఉన్న నాయకుల ను అరెస్టు చేయడం పోలీసులు మానుకోవాలని అన్నారు. అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకులను ఆపలేరని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణం కోసం అవసరమైన డబ్బులు ఐదు లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్దిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు.

భక్తి శ్రద్ధలతో శిడిమాను ఉత్సవం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అనంతపురం గంగమ్మ జాతరలో బుధవారం ఉదయం శిడిమాను దింపుడు ఉత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఫిబ్రవరి నెలలో 21, 22 గంగమ్మ జాతర ఘనంగా ముగిసింది. జాతర అనంతరం శిడిమాను దింపుడు కార్యక్రమం భక్తి శ్రద్ధలతో వడ్డేపల్లి గ్రామస్తులు బుధ వారం ఘనంగా నిర్వహించారు. జాతర పూర్తయిన వారం రోజులు కావడంతో ఆనవాయితీ ప్రకారం పూజ లు చేశారు. బోనాలను సమర్పించారు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఈవో రవీంద్రరాజు, ఆలయ సిబ్బంది గ్రామస్తులు రాజబాబు నాగరాజు పూజారులు రెడ్డి శేఖర్, వెంకటేశ్వర్లు భక్తులు పాల్గొన్నారు.

సకాలంలో ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలి: కలెక్టర్ గిరీష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతం గా, శాంతియు తంగా నిర్వహించాలని అధికారులను జిల్లా ఎన్నికల ప్రధాన అధికారి గిరీషా పిఎస్ తెలిపారు. బుధవారం విజయ వాడ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ సత్యనారాయణ, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ సకాలంలో పూర్తి చేస్తామన్నారు. మెటీరియల్ లోకల్‌గా కొనుగోలు చేసుకొని, పోలింగ్ సామగ్రిని సిద్ధం చేసుకోవాల న్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఓటర్ స్లిప్ లు పంపిణీ జరుగు తుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నా మన్నారు. మెటీరియల్ సిద్ధం చేయడం జరిగిందిన్నారు. ఈ రోజు ప్రిసైడింగ్ అధికారులు, ఏపీఓలకు శిక్షణను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మార్చి 8వ తేదీ మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నామన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ....పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తుతో పాటు అన్ని చెక్ పోస్ట్ ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచుతున్నామన్నారు.

అనధికార లే అవుట్లపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: గ్రామ పంచాయతీలలో అక్రమ నిర్మాణాలు, అనధికార లే అవుట్‌లపై పంచాయతీ కార్యదర్శులు సత్వరమే చర్యలు తీసుకోవాలని అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అనూడా వైస్ చైర్మన్ నందన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ ఆమోద ప్రక్రియను ఆన్లైన్ విధానంలోకి తీసుకొస్తే పారదర్శకత పెరుగుతుందని, అనుమతి తీసుకుని ప్రక్రియ సులభతరం అవుతుందన్నారు. పంచాయతీలలో 300 చదరపు మీటర్లకు తక్కువ వైశాల్యం ఉన్న బిల్డింగ్ ప్లాన్ అనుమతి ప్రక్రియకు సంబంధించి ఏంట్రో ల్యాబ్స్ వారిచే అభివృద్ధి చేయబడ్డ వెబ్ అప్లికేషన్ పై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ ఆఫీసర్ శైలజ, ఏపీఓ ఆసిఫ్, కృష్ణ సింగ్, డిపిఓ, డిఎల్పిఓ, ఎంపీడీ వోలు, ఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల అరెస్ట్

విశాలాంధ్ర-చిట్వేలి : జగనన్న కాలనీలకు ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు ను 5 లక్షలుకు పెంచాలని, టిడ్కో అపార్ట్మెంట్లను తక్షణమే లబ్ధిదారులకు ఇవ్వాలని, విజయవాడ లో జరిగే మహాధర్నాకు పోనివ్వకుండా సిపిఐ చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్‌ను ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం నాడు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో పోరుబాట పిలుపుమేరకు సిపిఐ పార్టీ వారు నిర్వహించదలచిన మహాధర్నా కార్యక్రమానికి ఎలాంటి పోలీసు అనుమతులు లేవని ముందస్తుగా హౌస్ అరెస్టు చేయడం జరిగినది. అక్రమ అరెస్టులు, ఉద్యమాలను ఆపలేరని జగనన్న లబ్ధిదారులకు మీరు ఇచ్చే 1,80,000 ఎక్కడ సరిపోదని జగనన్న లబ్ధిదారుల ఇంటికి 5 లక్షల చొప్పున ఇవ్వాలని టిట్కో ఇండ్లకు తగు న్యాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రభుత్వాన్ని అనేక సందర్భాల్లో డిమాండ్ చేసింది. కానీ ప్రతిసారి ఈ వైసీపీ ప్రభుత్వ అక్రమ అరెస్టుల పేరుతో దౌర్జన్యాలు చేస్తూ అరెస్టులు చేస్తుంటే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతామని వారు అన్నారు.

సీపీఐ నాయకుల ముందస్తు అరెస్టులు సరికాదు

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: రాష్ట్ర వ్యాపితంగా జగనన్న కాలనీ ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న 1,80, 000 నుంచి ఐదు లక్షలకు పెంచాలని, కోరుతూ మార్చి 2వ తేదీన విజయవాడ లో తలపెట్టిన మహా ధర్నా కు పోనివ్వకుండా సీపీఐ నాయకులను పోలీసులు ముందస్తు గా అరెస్టు చేయడాన్ని తీవ్రం గా ఖండిస్తు న్నామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ బుధవారం తెలిపారు. పోలీసులు పార్టీ ఆఫీసులకు, పార్టీ నాయకుల ఇంటి దగ్గర వచ్చి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం పోలీసులు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి కిరణ్కుమార్రెడ్డి రెడ్డీ జగనన్న కాలనీ ఇళ్ళు నిర్మాణానికి ఇస్తున్న డబ్బులు ఏమాత్రం సరిపోదని, ఇంటి నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రభుత్వమే ఇంటి నిర్మాణానికి అవసరమైన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ళ తరబడీ పెండింగ్లో ఉన్న టిడ్కో గృహాలను త్వరితగతిన ప్రభుత్వం పూర్తి లబ్దిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతుకులను ఆపలేరని సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ని ఆయన కోరారు.

మదనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళాలు వేసిన ట్రాన్స్కో
రూ 3,50 లక్షల కరెంటు బిల్లులు కట్టని వైనం..

విశాలాంధ్ర-మదనపల్లి రురల్ : మదనపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయానికి కరెంట్ బిల్లులు చెల్లించ లేదని ట్రాన్స్కో అధికారులు బుధవారం కరెంటు కట్ చేశారు. రూ.3.50 లక్షల కరెంటు బిల్లులు ఏళ్ళ తరబడి చెల్లించ లేదని కరెంటు సరఫరా నిలిపి వేసినట్లు అధికారులు వెల్లడించారు. మదనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజుకు కోటికి పైగా వ్యాపార లావాదేవీలు, రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. ప్రభుత్వానికి రోజు లక్షల్లో ఆదాయం ఉన్నప్పటికీ.. నెల నెల చెల్లించాల్సిన కరెంటు బిల్లును ఏళ్ల పొడుగునా చెల్లించకుండా ఉండిపోయారు. దీంతో మొండి బకాయి పడ్డ సబ రిజిస్టర్ కార్యాలయా నికి ట్రాన్స్కో అధికారులు జులక్ ఇచ్చారు. కరెంట్ కట్ చేసి సరఫరా నిలిపివేయడంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. కంప్యూటర్లు, ఆన్ లైన్ సిస్టమ్స్ పనిచేయకపోవడంతో రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.. సబ్ రిజిస్టర్ కార్యాల యంలో రోజుకు సుమారు కోటి రూపాయల వ్యాపారం జరుగుతూ, లక్షలు ప్రభుత్వా నికి ఆదాయం తెస్తోంది. అలాంటి సబ్ రిజిస్టర్ కార్యాలయం రూ.3.50 లక్షలకు పైగా మొండి బకాయి ఎందుకు పడిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా కార్యదర్శి మాదరాజు గంగాధర్ హెచ్చరించారు. బుధవారం తమ కార్యాలయం వద్ద పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పార్టీ నాయకుల ఇండ్లకు, పార్టీ కార్యాలయాల వద్దకు వెళ్లి అరెస్టు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. కోడూరు, ఓబులవారిపల్లి, చిట్వేల్, పుల్లంపేట, పెనగలూరు మండలాల లోని సిపిఐ నాయకులను అరెస్టు చేయడం దారుణమని తీవ్రంగా ఖండించారు. ముందు పోలీసులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు.జగనన్న కాలనీలకు ఇస్తున్న 1,80,000 సరిపోదు, 5 లక్షల రూపాయలు ఇవ్వాలని టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని కోరుతూ మార్చి 2 తేదీన చలో విజయవాడ కార్యక్రమానికి వెళుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వరద బాధిత కుటుంబానికి జనసేన ఆర్థికసాయం

విశాలాంధ్ర - రాజంపేట: రాజంపేట మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో చెయ్యేరు వరద బాధితునికి జనసేన ఇంచార్జీ మలిశెట్టి వెంకట రమణ ప్రతినిధులు బుధవారం చెయ్యేరు వరద బాధిత కుటుంబానికి పోషణ కోసం 20 వేల రూపాయలు, ఇంటి నిర్మాణం రూ 75 వేలు చెక్కును అందజేశారు. 2021 సెప్టెంబర్ లో చెయ్యేరు కు వరద పోటెత్తడంతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయింది.పరివాహక ప్రాంతాలు, అపారా, ఆస్తి,ప్రాణ నష్టం వాటిల్లింది.ఇందులో శివారెడ్డి అనే బాధితుడు ఇండ్లు,పశువులు,భూమి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలాడు. కొడుకు, కూతురు తో కలిసి చిన్న తాత్కాలిక ప్లాస్టిక్ పట్టల ఇంటిలో జీవనం గడిపేవాడు. అధికార పార్టీ నేతలను,అధికారు లను అందరిని కలిసినా ఎవరూ సహాయం చేయక పోవడంతో జనసేన ఇంచార్జీ మలిశెట్టి వెంకట రమణ ముందుకు వచ్చి జనసేన తరపున సహాయం అందించారు. ఇందులో భాగంగా కుటుంబ పోషణ కోసం గతంలో 25 ఇవ్వగా, ఇంటి నిర్మాణం కోసం 75 వేలు బుధవారం మలిశెట్టి వెంకట రమణ రాయల్ ప్రతినిధులు అందజేశారు. గతంలో 20 వేలు మరోసారి 75 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడంపై బాధిత కుటుంబం హర్షం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్సేల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయ కులు భాస్కర పంతులు,వెంకటయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో సత్తా చాటుదాం

విశాలాంధ్ర -రామసముద్రం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో సత్తా చాటుదామని మదన పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు బుధవారం మండలంలోని గుంతల పేట గ్రామంలో జరిగిన తెలుగు దేశం పార్టీ సమావేశా నికి ముఖ్యఅతిథిగా మదనపల్లి మాజీ శాసనసభ్యులు రమేష్ పాల్గొన్నారు మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కంచర్ల శ్రీకాంత్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు అంతేకాకుండా నారా లోకేష్ యువగలం పాదయాత్రను విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని తెలిపారు. టీడీపీ హాయాంలో రైతులకు సబ్సిడీ రూపంలో ఉలవలు ఇచ్చే వాళ్ళని, ఉచితంగా జిప్సం పంపిణీ చేశారని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కృష్ణంరాజు మాజీ జెడ్పిటిసి శివశంకర్ మండల తెలుగు యువత అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి సీతప్ప తులసీదర్ నాయుడు మధుబాబు వట్టి కొండ వెంకటేష్, అమరప్ప మండల నాయకులు పాల్గొన్నారు.

నాగరాజు, నరసింహా రెడ్డికి మీ మొదటి ఓటు

విశాలాంధ్ర-చిట్వేలి : పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం లో రెవిన్యూ అధికారులను మరియు టౌన్ లో ప్రచారం నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి యదరూరి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో 5,6, 7 తేదీలలో జరగనున్న నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, జనం మెచ్చిన నేత, సౌమ్యులు, పీలేరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కె.వి పల్లె టిడిపి ముఖ్య నాయకులు,నేతలతో సమీక్షించారు. ఈ సమీక్షా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా నల్లారి కిషోర్ మాట్లాడుతూ పీలేరులో నారా లోకేష్ పాదయాత్ర ను విజయవంతం చేసేందుకు కనివిని ఎరుగని రీతిలో జన సమీకరణ చేయాలని కుప్పం రవిచంద్ర రెడ్డి, గాలి సుధాకర్ నాయుడు, ఎర్రం రెడ్డి, రెడ్డప్పరెడ్డిలకు సూచించారు. ముఖ్యంగా కె.వి పల్లి మండలం నుండి అత్యధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని ఆయన అల్టిమేట్ చేశారు. ఈ సందర్భంగా కుప్పం రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర లో జన సమీకరణలో చరిత్రలో పీలేరు నిలిచిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే పీలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాలలో అదేవిధంగా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాలలో అత్యధిక సంఖ్యలో నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం చేస్తామని తమ నాయకుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు విజయవంతం చేస్తామని ఆయన అన్నారు. అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గీతమ్మ, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ కార్య నిర్వాహక కార్యదర్శి కుప్పం రవి చంద్రా రెడ్డి, ఆర్ రెడ్డెప్పరెడ్డి,వగళ్ల చిన్నా రెడ్డి,వెంకట రమణ నాయుడు,పీలేరు నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అవినాష్ రెడ్డి,బాబు నాయుడు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకై ఎంఆర్‌పిఎస్ పాదయాత్ర

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి ఎస్సీ వర్గీకరణ చట్ట బద్ధతకై ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో మండలంలో పాదయాత్ర మద్దతు పలికిన పలు సంఘాలు, పార్టీలు, ఎమ్మార్పీఎస్ అండ్ ఎమ్మెస్పి జాతీయ నాయకులు రామాంజనేయులు ఎమ్మెస్పి రాష్ట్ర సీనియర్ నాయకులు పల్లం నాగేంద్ర, సిపిఐ కార్యవర్గ సభ్యుడు విశ్వనాథ నాయక్, జనసేన బలిజ, సంక్షేమ సంఘ పార్లమెంట్ అధ్యక్షురాలు రెడ్డి రాణి, జనసేన జిల్లా కోఆర్డినేటర్ రామా శ్రీనివాసులు, వడ్రంగి రాష్ట్ర నాయకులు వెంకటేష్ ఆచార్య ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షుడు దిబ్బలాంజి సమ్మె పల్లి మండలం వెంకటరమణ, స్థానిక టి.సుండుపల్లి మండల కేంద్రంలోని ఎరమనేనిపాలెం కుప్పుకోట మాదిగపల్లిలో ఎంఆర్‌పిఎస్, యంఎస్ పి, నాయకులు గడ్డం మహాదేవ ఎంఎస్పి జిల్లా నాయకులు గొల్లపల్లి నాగరాజ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మాదిగ పల్లెల నుండి ప్రజలు పాల్గొని కుప్పగుట్ట మాదిపల్లె నుండి టి సుండుపల్లి మండల కేంద్రానికి పాదయాత్రగా బయలుదేరి వచ్చారు. అనంతరం అంబేద్కర్ కూడా లోని అంబేద్కర్ విగ్రహానికి జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పలు రాజకీ య కుల సంఘాల ప్రజా నాయకులు మద్దతు తెలిపినారు. ఈ కార్యక్రమంలో నాగేషు, వీర్నగయ్య, ప్రసాదు, కృష్ణయ్య, టి కృష్ణయ్య, తిమ్మరాజు, నరేష్, పవన్, గణేష్, చందు, ఎంఎస్పి సీనా నాయకుడు కొలిమిడ సుబ్బయ్య, డీలర్ రమణ, అంజి, రామాంజులు, గొల్లపల్లి మహేష్ పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ధర్మాపురంకు చెందిన తాడి రామయ్య మృతి చెందాడు.రామయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానిక వైసీపీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి లక్ష రూపాయలు మంజూరు చేయించారు.మంజూరైన లక్షరూపాయల చెక్ బుధవారం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాల యంలో బాధితరాలు తాడి జయమ్మ కు ఎమ్మెల్యే అందజేశారు.వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ తోట శివసాయి,ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు,డివి రమణ, సింగమాల వినోద్ ఖన్నా,దామర్ల సిద్దయ్య, పోతయ్య, పెనుగొండ సుబ్బరాయుడు, రామ్మూర్తి పాల్గొన్నారు.

వైసిపి అండగా ఉంటుంది ఆందోళన చెందవద్దు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైసిపి అండగా ఉంటుంది ఆందోళన చెందవద్దని ఉపాధ్యాయులు టి.సుబ్బరాయుడు కుటుంబాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పరామర్శించి ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు.రెడ్డివారిపల్లి దళితవాడకు చెందిన ఉపాధ్యాయుడు సుబ్బరాయుడు కుమారుడు టి.ప్రవీణ్(నాని) కుప్పం లో వైద్య వృత్తిలో చదువుతూ ఇటీవల దురదృష్టవశాత్తు మృతి చెందాడు. చేతికి వచ్చిన బిడ్డను పోగొట్టుకుని శోక సముద్రంలో ఉన్న తల్లిదండ్రులను ఎమ్మెల్యే పరామర్శించారు.వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ తోట శివసాయి, మల్లు కృష్ణారెడ్డి,కంచర్ల రమణారెడ్డి,ప్రతాప్ రెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

రైతుల కడుపు కొట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే: బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట: దేశానికి అన్నం పెట్టే రైతుల కడుపు కొట్టిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికే దక్కుతుందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్రాయుడు అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తుత్తి హామీలతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 85 శాతం హామీలను నెరవేర్చామని, మిగిలిన 15 శాతం హామీలు కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని విజయవాడలో మీడియా సమావేశంలో జగన్ రెడ్డి వెల్లడించడం హాస్యాస్పదమని అన్నారు. టిడిపి అధికారంలో ఉంటే కరువుకాటకాలు, తాను అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సకాల వర్షాలు కురుస్తున్నాయని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే కరోనాతో ప్రపంచమే కకావికలమైందని గుర్తు చేశారు. కరోనాతో రెండేళ్ల లాక్ డౌన్ కారణంగా ప్రకృతిలో కాలుష్యం తగ్గి వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. వానలు సమృద్ధిగా ఉన్నా ఏ డ్యామ్ కింద ఏ రైతు పంటలు వేశారో జగన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు 35 వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వారు కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ప్రతి పేదవాడికి రూ 5 లక్షలతో ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చి మడమ తిప్పి గృహ నిర్మాణ పథకానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ 1.80 లక్షలు తోనే ఇళ్లు నిర్మించుకోవాలని ప్రజలపై ఒత్తిడి చేస్తున్నార న్నారు. సిమెంటు, స్టీలు, ఇసుక ధరలు పెరగడంతోనూ మేస్త్రి, ప్లంబర్ కూలీలు నాలుగు రెట్లు పెరగడంతోనూ పేదవారు ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్నారని., ఐనా జగన్ రెడ్డి ఇసుక, కంకర కు రూ వేయిలు రాయల్టీ విధించి ప్రైవేటు పరం చేశారని విమర్శించారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ఇసుకను ఉచితంగా అందజేశామని గుర్తు చేశారు. జగన్ రెడ్డికి కడప బిడ్డడి పౌరుషం ఉంటే మద్యపాన నిషేధం చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, సుబ్రహ్మణ్యం నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్ కుమార్, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలి: సీపీఐ

అవినీతి విఆర్‌ఏతో చేతులు కలిపిన రెవెన్యూ అధికారుల గుట్టు విప్పాలి

విశాలాంధ్ర-గాలివీడు: లక్షల రూపాయల అక్రమ వసూళ్లకు పాల్పడిన తాత్కాలిక విఆర్‌ఏ కోలా రమణతో పాటు అవినీతిలో భాగస్వాములైన స్థానిక రెవెన్యూ సిబ్బంది గుట్టు విప్పేలా సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనువాసులు డిమాండ్ చేశారు. బుధవారం గాలివీడు మండలంలో పర్యటించిన ఆయన రెవెన్యూ శాఖలో జరుగుతున్న అవినీతిపై ధ్వజమెత్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇంటిపట్టాలు,అసైన్డ్ భూములు ఇప్పిస్తామంటూ నమ్మబలికి ఒక కిందిస్థాయి ఉద్యోగి రూ.50 లక్షల పైచిలుకు వసూలు చేయడం అంటే మామూలు విషయం కాదని దీని వెనుక స్థానిక రెవెన్యూ అధికారుల హస్తం ఖచ్చితంగా వుందని ఆరోపించారు. వెంటనే కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపడితే అసలు ముద్దాయిలెవరో నిజానిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. మరోవైపు అవినీతిపరుడు రమణపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం హర్షదాయకమే గానీ,బాధితులకు రావాల్సిన సొమ్మును ఇప్పించడంలో రెవెన్యూ యంత్రాంగం శ్రద్ధ చూపించకపోవడం విచారకరం అన్నారు. వెంటనే బాధితుల సొమ్మును రికవరీ చేయించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అనేక సంక్షేమ పథకాలతో లోకేష్ ప్రజల్లోకి పాదయాత్ర

- టీడీపీ తోనే యువతకు ఉపాధి
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పురం రామ్మూర్తి

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు,అనేక సంక్షేమ పథకాలతో ప్రజల్లోకి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాధికార బిసి సంఘం కార్యదర్శి పురం రామ్మూర్తి తెలిపారు. పీలేరులో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రతి నెల వేతనాలు,మహిళలు ఆర్థికంగా ఎదగాలని, యువత,నిరుద్యోగులకుఉపాధి అవకాశాలు కల్పించడం కోసమే నారా లోకేష్ పాదయాత్ర ఒక సంకల్పంతో ముందుకు వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో యువత భావితరాల భవిష్యత్తుకు పునాది కోసమే యువగళం పేరు నిర్ణయించడం జరిగిందని అన్నారు. నారా లోకేష్ పాదయాత్ర కు మహిళలు, అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,కులమతాలకు అతీతంగా తండోపతండాలుగా తరలి వస్తున్నారని అన్నారు. నారా లోకేష్ పాదయాత్ర ఒక సంచలనం సృష్టిస్తుందని,చరిత్రలోసువర్ణాక్షరాలతో లిఖించ బడుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న జనాదరణ చూసి వైసిపి నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని,పలు రకాలు గాదాడులు, విమర్శలు తగవని అన్నారు. పీలేరు నియోజకవర్గంలో మూడు రోజుల పాటు జరిగే నారా లోకేష్ పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాలుపెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

టిడిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి మాజీ శాసనసభ్యులు దమ్మలపాటి రమేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఉత్తుత్తి బటన్ నొక్కుతూ రైతులను మభ్యపడుతున్నాడని సంక్షేమ పథకాలను సగానికి సగం కోత కోస్తూ వస్తున్నాడని మొన్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతులకు డబ్బులు పంపిణీ చేస్తే ఆ డబ్బులను జగన్మోహన్ రెడ్డి పంచినట్లుగా తెనాలిలో బటన్ నొక్కాడని నిజానికి కౌలు రైతులకి కేవలం 30 కోట్ల రూపాయలు మాత్రమే జగన్మోహన్ రెడ్డి ఇస్తూ మొత్తం తానే రైతులకు రైతు భరోసా ఇస్తున్నట్లుగా ఫోజు కొట్టాడని సాక్షి పేపర్ కి అడ్వర్టైజ్మెంట్ రూపంలో కోట్ల రూపాయలు ప్రజాధనం దోచుకోవడానికి తప్ప నిన్నటి కార్యక్రమం ఎటువంటి ప్రయోజనం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఇంకా మోసం చేయొచ్చని ఆయన కలలగంటున్నాడని ప్రజలు ఆయన ఇచ్చిన వాగ్దానాలన్నిటిని ఏ విధంగా మోసం చేశాడో ఇప్పటికే తెలుసుకున్నారని మద్యపానం నిషేధం చేయలేదని ఒక వారంలో పిఆర్సి ఉద్యోగులకు ఇస్తానని జీతాలు కూడా సక్రమంగా ఇవ్వలేకపోతున్నాడని రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోగా సాక్షాత్తు వ్యవసాయ శాఖ మంత్రి తన అనుచరుని ద్వారా ధాన్యం కొనుగోలు చేయించి రైతులకు నాలుగు కోట్ల రూపాయల సెటగోపం పెట్టాడని మంత్రులు అందరూ తమ శాఖల మీద అవగాహన లేకుండా కేవలం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారిని విమర్శించడానికి సమయం వెచ్చిస్తున్నారని ఒకరికి కూడా ఆ శాఖల మీద పట్టు లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు గతంలో రైతులకు సబ్సిడీ రూపంలో ఉలవలు ఇచ్చే వాళ్ళని ఉచితంగా జిప్సం పంపిణీ చేశారని 90% సబ్సిడీ మీద డ్రిప్ పరికరాలను పంపిణీ చేశారని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటిని పూర్తిగా నిర్వీర్యం చేశారని రాష్ట్ర ప్రభుత్వం అప్పులు చేసుకుంటూ సకాలంలో ఉద్యోగస్తులకి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిని తప్పుపట్టారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కృష్ణంరాజు మాజీ జెడ్పిటిసి శివశంకర్ మండల తెలుగు యువత అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి సీతప్ప తులసీదర్ నాయుడు మధుబాబు వట్టి కొండ వెంకటేష్, అమరప్ప మరియు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాస్ గారిని ఎమ్మెల్సీగా గెలిపించాలని పోస్టర్ను ఆవిష్కరించారు నారా లోకేష్ పాదయాత్రకు పెద్ద ఎత్తున మండల ప్రజల తరలివచ్చి విజయవంతం చేయాలని పదవ తేదీ నాలుగు గంటలకి బహిరంగ సభ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

గో సంరక్షణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర -రాజంపేట: గోవుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గో సంరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉపాధ్యక్షులు వర్ద బోయిన శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడపడితే అక్కడ రోడ్లకు అడ్డంగా ఉన్నటువంటి పశువులను ఒక చోటకి చర్చి వాటికి ఆహారం అందించడం జరుగుతుందన్నారు. ఇటీవల మున్సిపల్ అధికారులు కూడా రోడ్లపై అడ్డంగా తిరుగుతున్న పశువులను వాటి యజమానులు తీసుకువెళ్లాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పశువుల యజమానులు వారి గోవులను సంరక్షించుకోకపోతే పట్టణంలో ఉన్నటువంటి అన్ని పశువులను ఎస్టేట్ కు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పట్టణంలో ఉన్నటువంటి పశువులను మన్నూరు సమీపంలోకి తరలించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, గో సంరక్షణ సేవా సమితి సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సుంకరానిచెరువు అభివృద్ధి పనులతో రైతులకు ప్రయోజనం

- మైనర్ ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణమూర్తి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లి మండలం నాగిరెడ్డి గారి పల్లె గ్రామం గోరావండ్లపల్లి సుంకరాని చెరువు అభివృద్ధి పనులతో రైతులకు 100 ఎకరాల భూమి సాగులోకి వస్తుందని మైనర్ ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఐ సి ఐ సి ఐ ఫౌండేషన్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ శిరీష, అన్నమయ్య జిల్లా డెవలప్ మెంట్ ఆఫీసర్ రాజేశ్వరి తో పనులు పరిశీలించి పనుల నాణ్యతపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు .చెరువు పనులు పూర్తి చేయడంతో నీటి నిల్వతో సుమారు వంద ఎకరాలకు పైగా భూములు సాగులోకి వస్తాయన్నారు. గోరావాండ్లపల్లె ను ఐ సి ఐ సి ఐ ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకున్నామన్నారు. ఈ ప్రాంత రైతులకు వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, వర్మీ కంపోస్టు తయారీ ,అజోల్లాసాగు, ఇతర పద్ధతులపై రైతులను చైతన్యపరచి తద్వారా పాల దిగుబడులను పెంచేలా కృషి చేయడం, కూరగాయల విత్తనాలను అందించి పెరటి తోటల పెంపకంపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. సంబేపల్లి దేవర రాయి నల్లగంగ ఆలయంలో ఎస్ ఈ కృష్ణమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు , సర్పంచ్ రామచంద్ర ఆలయ పూజారి శేషాచలమయ్య వీరిని పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఐ సి ఐ ఫౌండేషన్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ సుప్రియ,మైనర్ ఇరిగేషన్ డిఈ చెన్నకేశవ రెడ్డి,ఏఈ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదివి గమ్యాన్ని సాధించుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని విజడమ్ పాఠశాలలో ఫేర్ వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పిఆర్టియు నాయకులు కొండూరు శ్రీనివాసరాజు, ఉర్దూ కవి హాషిం, ఖదీర్ పర్వేజ్, రాజా లు హాజరయ్యారు. పిఆర్టియు నాయకులు శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్య సాధనతో కష్టపడి చదివి గమ్యాన్ని సాధించుకోవాలని తెలిపారు. విద్యాసంస్థల గౌరవ సలహాదారులు ఆరిఫుల్లా మాట్లాడుతూ, ఇష్టపడి చదివితే విద్యార్థులకు విజయావకాశాలు దక్కుతాయన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత విలువలతో కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలన్నారు. ఆసక్తి ఉన్న రంగాలు ఎంచుకుని చదివితే మంచి ప్రతిభావంతులు కావచ్చనన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు హబీబ్, ఏవో అహమ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

- ఎన్నికల నిర్వహణపై పిఓలు అవగాహనను పెంచుకోవాలి
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా పివోలు పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి గిరీషా పిఎస్ పిఓలు, ఏపీఓ లకు సూచించారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణపై పీవోలు, ఏపీ ఓలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ ఎన్నికలలో పిఓ లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలలో ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహణలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 84 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అవసరం మేరకు బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్లాలన్నారు. పోలింగ్ అధికారులకు సిబ్బందికి బ్యాలెట్ బాక్స్ ఓపెన్ చేయడం, క్లోజ్ చేయడంపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7:30 గంటలకు పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ ప్రక్రియ మొత్తం వెబ్ కాస్టింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం వివరాలు ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఓటు వేసే అభ్యర్థికి ఓటర్ స్లిప్పు తో పాటు ఏదో ఒక గుర్తింపు కార్డు తప్పకుండా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పిఓలు, ఏపీవో లకు బ్యాలెట్ బాక్స్ ఓపెన్, క్లోజ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు వచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఎన్నికలలో పోలింగ్ అధికారులు సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి పోల్ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను నమ్మించి మోసం చేస్తున్న ఘనత వైసిపిదే

విశాలాంధ్ర -రాజంపేట: నిరుద్యోగులను, ప్రభుత్వ ఉద్యోగులను నమ్మించి మోసం చేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బోయినపల్లి లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల బిజెపి అభ్యర్థి రాఘవేంద్రకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగులను, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను నమ్మించి వారితో వారి ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇద్దరిని మోసగించడం జరిగిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న లక్షలాది ఉద్యోగాలను పూరిస్తానని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించకుండా వారి దాచుకున్న డబ్బును కూడా ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకొని వారిని పూర్తిగా ఇబ్బంది పెడుతూ వారిని కూడా మోసం చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వారన్నారు. నేను అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ బేస్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు అందర్నీ రెగ్యులరైజ్ చేస్తానని చెప్పి వారిని మోసం చేయడం జరిగిందని అన్నారు. కావున ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగులు అందరూ కూడా ఈ పట్టుబద్రుల ఉపాధ్యాయ ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పి పాపయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-చిన్నమండెం : రాయచోటి-బెంగళూరు ప్రధాన రహదారిలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఎస్ఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తమ పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. అనంతరం రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలను విధించారు. పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అంబులెన్స్ డ్రైవర్ సమీవుల్లా భౌతికకాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: కరోనా లాంటి మహమ్మారి సృష్టించిన విపత్కర పరిస్థితుల్లో ఆనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఎంతో మందికి తను ముందుండి విశేషసేవలు అందించిన సేవాతత్వం కలిగిన డ్రైవర్ సమీవుల్లా మృతి చెందడం చాలా బాధాకరం అని టీడీపీ నియోజకవర్గ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం అలిమాబాద్ వీధికి చెందిన సమీవుల్లా మదీనా మసీద్ అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తూ ఆపదలో వున్న వారికి సేవలు అందిస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ మధ్యకాలంలో పీలేరు దగ్గర జరిగిన ప్రమాదంలో భారీగా గాయపడడంతో కుటుంబ సభ్యులు వేలూరు సిఎంసి హాస్పిటల్ లో వైద్యసేవలు పొందుతూ నిన్నటి దినం మరణించడం జరిగింది. దీంతో సమీవుల్లా భౌతిక కాయానికి పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆసుపత్రికి వెళ్ళి డాక్టర్స్ తో పోస్టుమార్టం విషయం మాట్లాడి నివాళులర్పించి తనప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మయాన ఇర్షాద్ ఖాన్, సుగవాసి శ్రీనివాసులు, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి పలువురు మైనార్టీ యువకులు పాల్గొన్నారు.